# చంద్రబాబుపై రాళ్ళదాడి పిరికి పంద చర్య

**నెల్లూరు నవంబర్ 5, ప్రభాతవార్త–వైద్యం** చంద్రబాబునాయుడు పర్యటనలో ఆయన కాన్వాయ్‌పై దాడి చేయడం జగన్ ప్రభుత్వ దుర్మార్గుల పిరికి పంద చర్యని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి శనివారం ఒ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గతంలో చంద్రబాబు నివాసంపై జోగి.రమేష్ దాడికి వస్తే చర్యలు తీసుకోకపోగా ఆయనకి మంత్రి పదవితో ఇచ్చి జగన్ ప్రోత్సాహించాడని ఆరోపించారు. టీడీపీ జాతీయ కార్యాలయంపై దాడి చేసిన వారిపై ఈ రోజుకీ చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. టీడీపీ వారిని బూతులు తిట్టకపోతే ఏకంగా మంత్రివర్గం నుంచి తొలగిస్తానని కేబినెట్‌లో ప్రకటించే స్థాయికి జగన్ దిగజారిపోయాడన్నారు. అందుకనే ఈ రోజు జగన్‌కు ఇష్టమైన నీచమైన భాషను మంత్రులు మాట్లాడుతున్నారని ఆరోపించారు. యధా రాజా తధా ప్రజా అన్న చందాన జగన్ ప్రోత్సాహంతో ఈ దుర్మార్గాలు జరుగుతున్నాయని సోమిరెడ్డి విమర్శించాడు. ఏపీలో జగన్ పాలనతో దురదృష్టకర పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. సామాన్య ప్రజల నుంచి ప్రతిపక్ష నాయకుడి వరకు ఎవరికి రక్షణ లేకుండా పోయిందని వెల్లడించారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం చచ్చిపోయిందన్నారు. కుప్పంలో చంద్రబాబు పర్యటన సందర్భంగా ఎలా ప్రవర్తించారో చూశామని, నందిగామలో ఏం జరిగిందో చూస్తున్నామన్నారు. ఈ దాడిపై కేంద్ర హోంశాఖ తక్షణం స్పందించి ఏపీలో జరుగుతున్న అరాచకాలు, కొందరు పోలీసుల దుర్మార్గాలపై నివేదిక తెప్పించుకుని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వైసీపీ అరాచకాలకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మద్యం మత్తులో దాడి, వ్యక్తి మృతి





**కోవూరు, నవంబరు5 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని జెండా వీధి ప్రాంతంలో ఇరువురు బేల్దారిల మధ్య చెలరేగిన చిన్నపాటి మాటలు చివరకు రాళ్లతో దాడి చేసుకుని హత్య వరకు వెళ్లింది. ఈ సంఘటన శనివారం ఉదయం ఆ ప్రాంతంలో నెలకొంది. సమాచారం తెలుసుకున్న సీఐ రామకృష్ణారెడ్డి , ఎస్సై డి. వెంకటేశ్వరరావులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జెండా వీధి ప్రాంతానికి చెందిన సయ్యద్ సంధాని భాషా అదే ప్రాంతానికి చెందిన ఎస్‌కే అబ్దుల్ షఫీ(27) ఇరువురు బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఇరువురు మద్యం సేవించారు. ఈ సందర్భంగా షఫీ కుటుంబ సభ్యులను సంధాని భాషా ఏదో అన్నాడని మాటా మాటా చెలరేగి చివరికి సంధానిని షఫీ రాడ్డుతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఆసుపత్రికి తరలించే లోగా అక్కడే మరణించాడు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు హత్య జరిగిన ప్రాంతంలో ఉన్న స్థానికులను కోవూరు సీఐ పూర్తిగా విచారించారు.

# పిల్లలను అపహరించిన ముఠా అరెస్టు

**ఇందుకూరుపేట నవంబర్ 5 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో కాగితాలు ఏరుకుంటు ముగ్గురు మహిళలు పెద్దపెద్ద గోను సంచులు పట్టుకొని గ్రామంలో తిరుగుతునారు. ఒక మహిళ సంకలో చిన్నబిడ్డను లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించారు. ఆమహిళ అప్రమత్తమై కేకలు వేయగా చుట్టుపక్కల వారు వచ్చి ముగ్గురు మహిళలను పట్టుకొని దేహశుద్ది చేసి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ వాసు సంఘటనా స్దలానికి చేరుకొని ముగ్గురు మహిళలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వాసు మాట్లాడుతు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో ఇటువంటి వారు ఎవ్వరైనా సంచిరిస్తుంటే వెంటనే 100కి పోన్ చేయడం లేదా సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని అన్నారు.

# పేదలకు అత్యాధునిక వైద్య సేవలే లక్ష్యం



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పేద ప్రజలందరికీ అత్యాధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణం జరుగుతుందని నగర శాసనసభ్యులు డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్ వెల్లడించారు. స్థానిక మూలాపేట, ఈఎస్ఆర్ఎం పాఠశాల, కొండ దిబ్బ సమీపంలో నూతనంగా రూ.1.45 కోట్లతో నగరపాలక సంస్థ నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని కొన్ని వ్యాధులను సైతం పథకంలో చేర్చి పేదలందరికీ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. సాధారణ చెక్‌అప్‌లతో పాటు అవసరమైన అన్ని మందులను ఉచితంగా అందజేసి ప్రజలపై ఆర్థిక భారం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. వయోవృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో ఉన్న చిన్నారులు స్థానిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అనుభవజ్ఞులైన వైద్యులతో వైద్య సహాయం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కను నాటి సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డి.హరిత, జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు రామకృష్ణ, వేలూరు మహేష్, గుంజి లక్ష్మీ, వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, ఊటుకూరు నాగార్జున, నాయకులు నూనె మల్లికార్జున, చాట్ల నరసింహారావు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విష్ణాలయం వీధిలో నెల్లూరు సిసిఎస్ పోలీసులు హల్‌చల్

## బెంబేలెత్తిన కుదవ, బంగారు వ్యాపారస్తులు




**కావలి, నవంబరు 5 ప్రభాతవార్త** కావలి పట్టణం విష్ణాలయం వీధిలో రెండు, మూడు రోజులుగా నెల్లూరు సిసిఎస్ పోలీసులు రంగ ప్రవేశం చేసి హల్‌చల్ చేయడంతో బంగారు, కుదవ వ్యాపారస్తులు బెంబేలెత్తి పోయారు. విష్ణాలయం వీధిలో శనివారం రాత్రి సిసిఎస్ పోలీసులు కారులో వచ్చారు. ఒక చోరీ సంఘటనలోని దొంగ బంగారాన్ని కావలి విష్ణాలయం వీధిలోని కొంత మంది వ్యాపారస్తులు కొనుగోలు చేశారన్న విషయంపై రికవరీ కోసం ఈ పోలీసుల బృందం విచారణ చేపట్టింది. ఓ వ్యాపారి వద్ద 12 లక్షల రూపాయల విలువ కల్గిన బంగారాన్ని రికవరీ చేశారు. మరో వ్యాపారి దగ్గర దొంగ బంగారం కుదవ పెట్టారని రికవరీ ఇవ్వాలని పోలీసులు వత్తిడి చేశారు. నెల్లూరు సిసిఎస్ పోలీసులతో కావలి పట్టణ బంగారు వ్యాపారుల సంఘం అధ్యక్షులు నల్లూరి వెంకట రమేష్, కుదవ సంఘం అధ్యక్షులు కనమర్లపూడి వెంకట నారాయణ తదితర బాధ్యులు చర్చలు జరిపారు. ఒక షాపులో 12 లక్షల రూపాయల విలువ కల్గిన బంగారాన్ని పోలీసులకు ఇప్పించారు. సిసిఎస్ పోలీసులు కావలిలో రికవరీ చేసిన ఈ బంగారం బాధితులకు అందుతుందా లేదా అన్న అనుమానాల్ని వ్యాపారస్తులు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ ఈ రికవరీ చేసిన బంగారం ఎవరికి ఇస్తున్నారో ప్రకటించాలని కోరుతున్నారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# సోమశిలకు గుండ్రా సతీష్‌రెడ్డి రాక నేడు



**అనంతసాగరం, నవంబర్5, ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం సోమశిలకు ఆదివారం డిఆర్‌డిఒ మాజీ చైర్మెన్ , రక్షణశాఖ సాంకేతిక సలహాదారుడు డాక్టర్ గుండ్ర సతీష్‌రెడ్డి వస్తారని హెల్పింగ్ హార్ట్ ్స అసోసియేషన్ కార్యదర్శి కత్తిపెంచలయ్య శనివారం తెలిపారు. సోమశిల, పడమటి కంభంపాడు గ్రామంలోని హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్‌పాల ంట్‌లను ప్రారంభిస్తారని హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి కత్తి పెంచలయ్య తెలిపారు. ఈకార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు.

# వేదగిరి పవిత్రోత్సవాలకు విశేష స్పందన



**నెల్లూరురూరల్, నవంబరు5 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తోన్న పవిత్రోత్సవాలకు భక్తుల నుండి విశేష స్పందన లభిస్తోంది. శనివారం కావడంతో పవిత్రోత్సవాలకు భక్తులు విరివిగా తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రణయనం, కుంభారాధన, స్నపనతిరుమంజనం, పవిత్ర సమర్పణ, నివేదన, సర్వదైవత్య హోమం, నీరాజనం, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు జరిగాయి. ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు ఉత్సవాల ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, పవిత్రోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగుచర్యలు తీసుకున్నామన్నారు. పవిత్రోత్సవాలకు విచ్చేశే భక్తులకు ప్రతిరోజూ అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు చేకూర్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. భక్తులు విరివిగా ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని కోరారు. ధర్మకర్తలు అల్లూరు దినేష్‌కుమార్, నెట్టెం రఘురామయ్య, పామూరు మల్లికార్జునరెడ్డి, మడపాకుల జయమ్మ, సుంకర మస్తానమ్మ, వినుకోటి ప్రసన్నలక్ష్మి, ఇండ్ల లక్ష్మమ్మ తదితర అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శహరిత నగరంగా తీర్చిదిద్దుదాం



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:** జగనన్న హరిత నగరాలు కార్యక్రమం అమలులో భాగంగా నగరవ్యాప్తంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణతో ఆదర్శ నెల్లూరు హరిత నగరాన్ని తీర్చిదిద్దుదామని నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి ఆకాంక్షించారు. శనివారం స్థానిక రూరల్ నియోజకవర్గం బుజబుజనెల్లూరు వల్లూరమ్మ కాలనీ ప్రాంతంలో మొక్కలను నాటి సంరక్షణా బాధ్యతలను స్థానికులకు అప్పగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యాన్ని సాధించేందుకు, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన జగనన్న హరిత నగరాలు కార్యక్రమాన్ని నగరవ్యాప్తంగా విజయవంతం చేయాలని సూచించారు.

పర్యావరణ హితానికై జాతీయ హరిత ట్రిబ్యునల్ నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ ఆచరించేలా చైతన్యం కలిగించాలని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడానికి అవసరమైన అన్ని చర్యలను పటిష్టంగా చేపట్టాలని అధికారులను మేయర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కార్పొరేటర్ కూకటి ప్రసాద్, ఏఎంసి చైర్మన్ కూకటి హరిబాబు, కో ఆప్షన్ సభ్యులు మొబీనా, ఎస్ఈ సంపత్‌కుమార్, ఉద్యానశాఖ ఈడీ ప్రదీప్, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు చదువే పునాది



**మర్రిపాడు, నవంబర్5, ప్రభాతవార్త:** ఉజ్వల భవిష్యత్తుకు చదువే పునాది అని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన మర్రిపాడులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం సీడ్స్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన డిజిటల్ తరగతులను ఆయన ప్రారంభించారు. ముందుగా దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల సౌలభ్యం కోసం సీడ్స్ స్వచ్ఛందసంస్థ డిజిటల్ ల్యాబ్‌తోపాటు కంటి వైద్యం గదిని కూడా ఏర్పాటు చేశారు. ఈ గదులను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సౌలభ్యంకోసం సీడ్స్ స్వచ్ఛందసంస్థ ముందుకొచ్చి పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడి చదువుకోవాలని సూచించారు. చిన్నతనంలో కష్టపడి చదువుకుంటే భవిష్యత్తు బాగుటుందని , ఉన్నతస్థాయిలో రాణించవచ్చన్నారు. దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి చెందిందని , సీడ్స్ సంస్థ దత్తత తీసుకోవడం ద్వారా మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 2లక్షల రూపాయల వంతున 13మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. చదువుతోపాటు వైద్యంకూడా అవసరమని హెల్త్ కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన కంటిచూపు సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు కంటి పరిక్షలు నిర్వహించుకునేందుకు వీలుగా వైద్యగదిని కూడా ప్రారంభించారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి , సీడ్స్ సంస్థ ఫౌండర్ రామిరెడ్డి చంద్రమల్లీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సౌలభ్యంకోసం ఇప్పటికే కొన్ని పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు , విద్యార్థులు ,రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా దామోదర కల్యాణం



**కోవూరు, నవంబరు5 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్లఓ వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే ద్వాదశి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో దామోదర కల్యాణం కార్యక్రమాన్ని కడు కమనీయంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ విశిష్టతను పాల్గొన్న భక్తులకు వివరించారు. అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు ఉసిరి చెట్లను సుబ్బరామయ్య స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తలు ఏ. హనుమారెడ్డి, పి. మోహన్, భక్తులు ఉన్నారు.

# జగనన్న యంఐజి లేఅవుట్లు సందర్శించిన నుడా వైస్ చైర్మన్



**కావలి, నవంబరు 5 ప్రభాతవార్త** కావలి సమీపంలోని జలదంకి మండలం జమ్మలపాళెంలోని జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌ను శనివారం నుడా వైస్ చైర్మన్ టి.బాపిరెడ్డి అధికారులతో సందర్శించారు. ఉదయగిరి రోడ్డులోని జమ్మలపాళెం యంఐజి లేఅవుట్‌కు వెళ్లేందుకు దారికి సంబంధించి ప్రైవేట్ స్థల యజమానులతో దారి విషయంపై చర్చించారు. 1,116 ప్లాట్లతో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌ను రూపొందించారు. అయితే ఉదయగిరి రోడ్డు నుంచి ఈ టౌన్‌షిప్‌లోకి వెళ్లాలంటే దారి లేకపోవడంతో ఎక్కువ మంది మొగ్గుచూపకపోవడంతో దారి కోసం అధికారులు కసరత్తు ప్రారంభించారు. నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డితో పాటు పబ్లిక్ హెల్త్ డిఇ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నేతల మెప్పు కోసం పోలీసులు పనిచేయడం మానుకోవాలి




**బిట్రగుంట, నవంబరు 5 ప్రభాతవార్త** రాష్ట్రంలో అధికార పార్టీ నాయకుల ప్రోద్భలంతో టిడిపి కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర హితవు చెప్పారు. బోగోలు మండలం కొండబిట్రగుంటలో శనివారం ఇటీవల వైసిపి నేతల ప్రోద్భలంతో అక్రమ కేసుల కారణంగా అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదలన టిడిపి నేత రాయి విజయ్‌కుమార్, తదితరులను టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుతో కలిసి పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుదూ గడిచిన మూడు సంవత్సరాలలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ వైఫల్యాలను ప్రశ్నిస్తూ అధికారులకు సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చేందుకు వెళ్లినా కూడా అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ప్రజల సమస్యలపై నిరసనలకు పిలుపు ఇస్తే టిడిపి నేతల్ని గృహ నిర్బంధం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ప్రజల సమస్యలపై కానీ చిన్నచిన్న ఘర్షణలు తలెత్తితే ఇరువర్గాలను పిలిచి రాజీ చేయాల్సిన పోలీసులు టిడిపి నేతలు ఇచ్చిన ఫిర్యాదుని పట్టించుకోకపోగా ఫిర్యాదు ఇచ్చిన నాయకులపైనే 307 సెక్షన్ కొండబిట్రగుంటలో పెట్టడం దారుణమన్నారు. అనవసరంగా నెల రోజుల పాటు హింసించి నేతలను కటకటాలు పాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొండబిట్రగుంటలో జరిగిన సంఘటనపై నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అక్రమ కేసులపై పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించి నిరసన తెలిపినా కూడా పోలీస్ యంత్రాంగం స్పందించలేదన్నారు. పోలీసుల తీరు ఇలాగే వుంటే రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ఏ అధికారులైనా పొరపాట్లు చేస్తే తాము సహించబోమని ఈ సందర్భంగా ఆయన హెచ్చరికలు చేశారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు యం.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, జిల్లా, మండల, గ్రామస్థాయి నేతలు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ,మనోధైర్యం అలవరచుకోవాలి



**కలువాయి నవంబర్ 5 ప్రభాతవార్త** బాల్యదశనుండి మంచి నడవడికకు అలవాటుపడి ఆత్మరక్షణ మనోధైర్యంనుఅలవరచుకోవాలని డాన్‌బోస్కో ఇంగ్లీషు మీడియం హైస్కూల్ నిర్వాహకులుబాను అఖి ల,నవ సూర్యారెడ్డి తెలిపారు. పాఠశాలలో ఈ ఏడాది నుండి బాలురు బాలికలకు కరాటి మార్షల్ ఆర్ట్స్‌తోపాటు ఆత్మస్థైర్య రక్షణకు సంబంధించిప్రత్యేక శిక్షణా తరగతులను ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు.ప్రస్తుత సమాజంలోబాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిర్మూలించేందుకు విద్యార్థినులు దృఢమైన విశ్వాసంతోమనో ధైర్యం కలిగి సమాజంలో ఎదురు అయి అటుపోటులు ఎదుర్కొని నిలబడే విధంగా విద్యార్థిలు, విద్యార్థులు ఎదగాలని అన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సంగం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు



**సంగం నవంబర్ 5 ప్రభాతవార్త** సంగం చెక్‌పోస్టు వద్ద జాతీయ రహదారిపైన సిఐ రవినాయక్, ఎస్ఐ నాగార్జునరెడ్డి వాహనాలు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిఐ రవినాయక్ మాట్లాడుతు ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు సచరిస్తే తమకు లేదా 100కి సమాచారం అందించాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ ప్రజలకు సూచించారు.

## వైద్యులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే



**ఉలవపాడు, నవంబరు 5, ప్రభాతవార్త** ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అధ్యక్షతన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. వైద్యశాలలో దట్టంగా పెరిగిన చిల్లచెట్లను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అభివృద్ధి కమిటీ సభ్యులకు తెలిపారు. అదే విధంగా వైద్యశాల అభివృద్ధి కొరకు వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్బఆబు, కమిటీ సభ్యులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, ఎంపీడీఓ ఎల్.చెంచమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్త్ అలవెన్స్‌ల రికవరీ వెంటనే ఆపాలి




**కావలి, నవంబరు 5 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికుల హెల్త్ అలవెన్స్‌ల రికవరీని వెంటనే నిలుపుదల చేయాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. కావలి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ డిఇ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, నాయకులు జి.మధుసూదన్‌రావు, వై.రవి, యూనియన్ నాయకులు ఎస్.ఆనందరావు, టి.మాలకొండయ్య, యం.చిన పోలయ్య, కావలి ఏసు,జేమ్స్, ఒంగోలు రమేష్, తురక శీనయ్య, మహిళా నాయకులు చిన్నమ్మ, నారాయణమ్మ, రాజ్యలక్ష్మి, అనిత, తదితరులు పాల్గొని మాట్లాడారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను రకరకాలుగా వేధిస్తుందని దుయ్యబట్టారు. ఎన్నికల వాగ్దానాలను సియం విస్మరించారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హెల్త్ అలవెన్స్‌లకు ఈ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. రికవరీ ఆపి కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో పోరాటాల ద్వారా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరికలు చేశారు.

## ఉచిత కుట్టు శిక్షణ మూడవ బ్యాచ్‌ని ప్రారంభించిన



కావలి, నవంబరు 5 ప్రభాతవార్త కావలి పట్టణంలోని సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుపుతున్న ఉచిత కుట్టు శిక్షణ మూడవ బ్యాచ్‌ని డాక్టర్ బెజవాడ విజయ శనివారం ప్రారంభించారు. 2వ బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికేట్లు, చీరలు అందజేశారు. సంయుక్త సేవా సంస్థ చేస్తున్న సేవల్ని డాక్టర్ బెజవాడ విజయ అభినందించారు. పేద మహిళలకు కుట్టు శిక్షణ ద్వారా ఉపాధి కల్పించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు చీరలు కానుకగా అందజేసిన డాక్టర్ బెజవాడ విజయను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ఉపాధ్యక్షులు గంధం ప్రసన్నాంజనేయులు,గౌరవ సభ్యులు యం.వి.య న్.ప్రసాదరావు, పి.జానకిరాం, యం.అజిత్‌బాబు, కుట్టు శిక్షణ ట్రైనర్ ఆయేషా తదితరులు పాల్గొని మాట్లాడారు.

## లక్ష్మీరమణ గోవింద...గోవింద



**కలువాయి నవంబర్ 5 ప్రభాతవార్త** కలువాయిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్దానం నందు శనివారం స్వామి అమ్మవార్లకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా స్వామి అమ్మవార్లకు పంచామృతాభిషేకం తిరువారాధానా,వేదగోష్టి, మంత్రపుష్పం,నైవేద్యం,తీర్ద ప్రసాద వితరణ నిర్వహించారు,మద ్యహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ జరిగింది.సాయింత్రం విష్ణు సహస్రనామ పారాయణం,ఆరాధనం భజన కార్యక్రమాలను ఆలయ వ్యవస్దాపకులు నరసయ్యస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు సోమశేఖర్ స్వామి బృందం కార యక్రమాలు నిర్వహించారు. కలువాయి జడ్‌పిటిసి బులగాకులు అనీల్‌కుమార్‌రెడ్డితోపాటు పలువురుస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో లక్ష్మీ రమణగోవింద...గోవింద అంటు భక్తులు స్వామి ,అమ్మవార్లను దర్శించుకున్నారు.

## జెబి రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డిని సత్కరించి స్వచ్ఛంద సంస్థల బాధ్యులు



**కావలి, నవంబరు 5 ప్రభాతవార్త** కావలి విశ్వోదయ జవహర్ భారతి విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్‌రెడ్డిని శనివారం స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పూలబొకె అందజేసి అభినందించారు. వైఎస్ఆర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు సియం చేతుల మీదుగా వినయ్‌కుమార్‌రెడ్డి అందుకోవడంతో వారు సత్కరించారు. ఆయనతో పాటు జవహర్ భారతి కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి, సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సు డైరెక్టర్ ఆర్.మాల్యాద్రిలను కూడా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మొగల్ సలీం బేగ్, స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, విశ్రాంత ఉప తహశీల్దార్ మొగల్ సిరాజ్, షేక్ కరీముల్లా, ఎస్.డి.ఘనీబాషా, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దొడ్ల రామచంద్రారెడ్డి సేవలను కొనియాడారు.

## విధులలో నిబద్ధత పాటించాలి



**జలదంకి,నవంబర్5, ప్రభాతవార్తః** సిబ్బంది సమయపాలన పాటిస్తూ నిభద్దతగా వ్యవహరించాలని ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఒ శ్రీధర్ అన్నారు.శనివారం ఆయన స్తానిక 1,2 సచివాలయాలను ఆయన ఆకశ్మిక తనిఖీ చేశారు.సిబ్బంది స్వల్పంగా హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇప్పటికే కార్యాలయాల పనితీరుపై ఫిర్యాదులు వస్తున్నాయని చెడ్డపేరు తేవద్దని అన్నారు.ప్రజలకు మెరుగైన సేవలందించడం మనపని కావున ఇంకోసారి ఆరోపణకు ఆస్కారం ఇవ్వవద్దు పద్దతి మారకపోతే

## అక్రమ ఓట్లకు సహకరిస్తే జైలుకే



**నెల్లూరు నవంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** జరగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో అక్రమంగా ఓట్లను నమోదు చేసేందుకు సహకరిస్తే అధికారులు జైలుకి వెళ్ళేలా చేస్తామని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల్లో, నిరుద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత గుర్తించిన ప్రభుత్వం అక్రమ మార్గాల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల్లో అక్రమంగా ఓట్లు నమోదు చేసి వైసీపీ పార్టీ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలనే దురాలోచనతో ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా నిజాయితీ పరులైన నెల్లూరు, అనంతపురం డిఈఓలను తమ మాట వినడం లేదని, అక్రమ ఓట్లకు సహకరించలేదనే నెపంతో బదిలీ చేయడం జరిగిందని ఆరోపించారు. ఆ సీటులోకి ఇప్పుడు ఎవరు వచ్చి అక్రమ ఓట్లు నమోదుకు సహకరించినా, వారిని తాము జైలు ఊచలు లెక్కపెట్టేలా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండా కనీసం బిఎల్వోలని కూడా మార్చకూడదని ఆయన వెల్లడించారు. వైసీపీ నాయకులకు జగనే ఎన్నికల కమిషన్‌లా ఉండనేలా ప్రవర్తిస్తున్నారన్నారు. అవినీతిపరులైన వైకాపా నాయకులతో కలిసి అధికారులు అన్యాయాలకు పాల్పడి దొడ్డిదారిన గెలవాలనే ఆలోచనతో ఈ బదిలీల పర్వం నిర్వహించారని విమర్శించారు. ఈ రాష్ట్రం జగన్ పాలనతో బీహార్ పాలనను తలిపిస్తోందన్నారు. ప్రస్తుతం బీహార్ ఎంతో చక్కటి పాలనను అందిస్తోందని వెల్లడించారు. టీడీపీ ఆధ్వర్యంలో ప్రతి వార్డులో ఓటును పరిశీలిస్తామని ఏమైనా తప్పు జరిగినట్లు తెలిస్తే ఎంతటి వారినైనా జైలుకు వెళ్ళేలా చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్‌లో సభ్యుడు కలెక్టర్ కూడా ఉంటారని, ఓట్ల నమోదులో ఆయన ఏలాంటి దొంగ ఓట్లు జరగకుండా చూడాలన్నారు. ఓట్ల నమోదుకు బిఎల్వోలు ఇంటింటికి వచ్చి నమోదు చేసుకోవాలన్నారు. అయితే వార్డు సచివాలయ వాలంటీర్లుకు నమోదుకు ఏమి సంబంధం లేదని, వాలంటీర్లు నేరుగా గ్రాడ్యుయేట్లకు ఫోన్ చేసి సర్టిఫికేట్ల పరిశీలనకు సచివాలయాలకు రావాలని, వచ్చిన వారు వైసీపీకి కాకుండా టీడీపీకి ఓటు వేస్తే ఓటును తొలగిస్తామని హెచ్చరించడం ఏమిటన్నారు. ఇప్పటికే వార్డు సచివాలయాల ఉద్యోగ వాలంటీర్లు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తున్నారని కోటంరెడ్డి ఆరోపించారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, హత్యలు, మానభంగాలు పెరిగిపోయాయన్నారు. ఎక్కడ ఓడిపోతామోననే ఆలోచనతో చంద్రబాబునాయుడు పర్యటనలో ఆయన రాళ్ళ దాడికి పాల్పడడం చూస్తూంటే, అరచేతిలో సూర్యుడిని ఆపలేనట్లు చంద్రబాబునాయుడుని ఆపేలేరన్నారు. ఇది వైసీపీ గూండాయిజానికి నిదర్శనమన్నారు. అది జగన్ తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖర్‌లు దిగి వచ్చినా జరగదని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రానుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు పిట్టి.సత్యనాగేశ్వరరావు, ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్, మొయినుద్దీన్, కప్పిర.శ్రీనివాసులు, తంబీ.సుజన్‌కుమార్, ఎద్దు.మహేష్, ప్రవీణ్ తదతరులు పాల్గొన్నారు.

## టిడిపి సానుభూతిపరుల కుటుంబాలను పరామర్శించిన బీద, అజీజ్



**కావలి, నవంబరు 5 ప్రభాతవార్త** కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల కుటుంబాలను శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులు టిడిపి నేతలతో పరామర్శించారు. కావలి పట్టణ 16వ వార్డుకు చెందిన షేక్ నాయబ్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అండగా వుంటామని, ధైర్యంగా వుండాలని తెలిపారు. పట్టణంలోని 27వ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నేత, నందమూరి వీరాభిమాని చక్కా సత్యం కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ టిడిపి నేతలు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా వుంటామని ధైర్యంగా వుండాలని తెలిపారు. అలాగే ఇటీవల మృతి చెందిన చల్లా ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఏ అవసరం వున్నా అండగా వుంటామని హామీ ఇచ్చారు.

**గోనుగుంట సురేష్ వస్త్ర షాపుని సందర్శించిన బీద, అజీజ్...** కావలి పట్టణంలోని టిడిపి సానుభూతిపరుడు గోనుగుంట సురేష్ వస్త్ర దుకాణాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులు సందర్శించారు. షాపు యజమానితో సరదాగా ముచ్చటించారు.వ్యాపారం బాగా చేయాలని కోరారు. వీరి వెంట టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికలకు నూరు శాతం ఓటర్లను చేర్చండి



**రాపూరు, నవంబరు 5 ప్రభాతవార్త** గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబందించి నూరు శాతం ఓటర్లను చేర్చలని వెంకటగరి ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి కోరారు. శనివారం రాపూరు మండల పరిషత్ కార్యలయంలో యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డితో కలసిగ్రాడ్యుయేట్ ఎన్నికల ఓట్ల చేర్పుపైనాయకులతో, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇక ఓటరు నమొదుకు రెండు రోజులు మాత్రమే సమయం వున్నందున వెంటనే నాయకులు గ్రామాలలో నూరు శాతం ఓటర్లను చేర్చాలని కోరారు. కండలేరులో ఉద్యానవన శాఖ పాలిటేక్నిక్ కళాశాల రాపూరు మండలంలోని కండలేరు డ్యాం వద్ద ఉద్యానవన పాలిటేక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్లుఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన కండలేరులో ఉద్యానవన శాఖ యూనివర్శిటీఅధికారులతో కలసి కళాశాలకు స్థలాన్ని పరిశీలించారు. జిల్లా మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి సహకారంతో ఈ కళాశాలనుఈ విద్యాసంవత్సరం నుండే ప్రారంబిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,అధికారులు వున్నారు.

## ఎపిఎంల పర్యవేక్షణలో నాడు-నేడు పనులు



**అనంతసాగరం,నవంబర్5,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నాడునేడు, మధ్యాహ్న భోజనం పథకం ఇతర పదకాల పర్యవేక్షణ అధికారి వెలుగు ఎపిఎంలకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఎంఇఒ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని వెలుగు కార్యాలయంలో శనివారం ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ వెలుగుఎపిఎంగా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణరావ్ మండలంలోని పనులను పర్యవేక్షించేందుకు నాన్ అకడమిక్ అధికారిగా నియిమించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎపిఎం వెంకటరమణరావ్ ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి ఎం.బాలకృష్ణారెడ్డి పరిచయం చేశారు. మండలంలో జరిగే నాడునేడు పనులు వేగవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌జి పోలంరెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ యువతకోసమే జాబ్‌మేళా

ఆత్మకూరు,నవంబర్5,ప్రభాతవార్త: ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాల కోసం వెంపర్లాడుతున్న యువత తమకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటేనే బంగా భవిష్యత్తు లభిస్తుందని ఆత్మకూరు నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకోసం పలు ప్రనవేటు కంపెనీల్లో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పాటు చేసుకునేందుకు మెగా జాబ్ మేళాన ఇర్వహించామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెగా జాబ్‌మేళాను మేకపాటి గౌతంరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తొలుత దివంగ తమంత్రి మేకపాటి గౌతంరెడ్డిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ వ్యయసాయంపై ప్రజలకు ఆసక్తి తగ్గుతుండడం, యువత సైతం ఉద్యోగాలు చేసేందుకు ఉత్సాహం చూపుతున్న క్రమంలో ఉద్యోగాలకు డిమాండ్ పెరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జ గన్మో హన్‌రెడ్డి విద్యకు అధికప్రాధాన్యత ఇస్తూ అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన తదితర పథకాలతో విద్యకోసం ప్రజలకు పెట్టుబడి పెడుతున్నారని వీటిని సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఫిబ్రవరిలో మరో జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు ఈప్రాంతంలో అత్యధికంగా బిటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉండడంతో ఐటి పరిశ్ర మలతోనే ఆజాబ్‌మేళా నిర్వహిచేలా ప్రణాళికలు రూపొందిచ నున్నా మన్నారు. మాజీ ఐఎఎస్ అధికారి సీడ్స్ సంస్థ ఫౌండర్ ఆర్.చంద్రమౌళేశ్వరి రెడ్డి




మాట్లాడుతూ మేకపాటి కుటుంబం తొలినుండి విద్యకు అధిక ప్రనాధాన్యతనిస్తుందని, నాలుగు దశాబ్ధాల క్రితం మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఎమ్మెల్యేగా అనంతరం ఎంపిగా మెట్టప్రాంతమైన ఉదయగిరి , ఆత్మకూరు ప్రాంతాల్లో పాఠశాలల ఏర్పాటుకు, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు విశేష కృషి చేశారని కొనియాడారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



**కోవూరు, నవంబరు5 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయ వ్యవస్థ లక్ష్యం పూర్తిగా నెరవేరాలంటే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందినప్పుడే అది సాధ్యమవుతుందని డీఎల్‌డీవో వసుమతి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని రెండు గ్రామ సచివాలయాలను శనివారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 2010వ సంవత్సరంలో ఆధార్ తీసుకుని వారిని మరలా ఆధార్ అప్‌డేట్ చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగికి ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ యూనిఫారాలు తప్పక ధరించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, గ్రామ సచివాలయ కార్యదర్శి రాజేష్, ఉద్యోగులు ఉన్నారు.

## వైభవంగా ద్వాదశి పూజలు



**కోవూరు, నవంబరు5 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే ద్వాదశి సందర్భంగా స్వామివారికి అభిషేకం, నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాలొన్న భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు జయప్రకాష్ స్వామి, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామిలు ఉన్నారు.

## చంద్రబాబు మీద దాడి వైకాపా గూండాల పనే



**కోవూరు, నవంబరు5 ప్రభాతవార్త :** కృష్ణా జిల్లా నందిగామలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై జరిగిన దాడి వైకాపా గూండాల పనే అని , ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అరాచకానికి పరాకాష్ట ఇదే అని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుంచి ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఓడిపోతామనే భయంతో ముఖ్యమంత్రి ఈ దాడులకు దిగడం దుర్మార్గమన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని దుర్మార్గాలు చేసినా ప్రజలు గుర్తు పెట్టు కుంటారని పేర్కొన్నారు. శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబు నాయుడునే విమర్శించడం దారుణంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని వదిలివేసి ఎంతసేపటికి చంద్రబాబునే తిడుతూ కాలం వెల్లబుచ్చడం ప్రసన్న విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. చంద్రబాబు మరణం గురించి మాట్లాడే హక్కు నీకెక్కడిది అన్నారు. ఎవరు ఎంతకాలం బ్రతికుంటామనేది ముఖ్యమని, కోట్లాది రూపాయలకు అమ్ముడు పోయిన చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమని, కోవూరు నియోజకవర్గంలోని మాఫియాల గుట్టు రట్టు చేస్తామని పేర్కొన్నారు.

## సాయిబాబా గుడికి సుబ్బారెడ్డి వితరణ



**కోవూరు, నవంబరు5 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయిబాబా మందిరానికి కోవూరులోని శాంతినగర్‌కు చెందిన సుబ్బారెడ్డి దంపతులు శటగోపం, ఉద్ధరిణి, పంచపాత్రలు ఆలయ అర్చకులు జగదీష్ స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా దాతల గోత్రనామాల పేరు మీద అర్చన చేసి వారికి ప్రసాదం అందజేశారు.

## రాజకీయ ఓనమాలు తెలియని మనుక్రాంత్‌రెడ్డి విమర్శలు దారుణం



**కోవూరు, నవంబరు5 ప్రభాతవార్త :** రాజకీయాల్లో అసలు ఓనమాలే తెలియని జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని విమర్శించడం దారుణమని పాటూరుకు చెందిన వైసీపీ నాయకులు విమర్శించారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ అందరికీ ఆదర్శంగా ఉంటున్న నల్లంరెడ్లనే జనసేన నాయకులు విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఇటీవల గ్రామానికి వచ్చిన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజకీయ లబ్ది కోసం ప్రసన్నకుమార్‌రెడ్డిని పనికట్టుకుని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి మంత్రిగా పనిచేసిన ప్రసన్నకుమార్‌రెడ్డిని విమర్శించే అర్హత మీకు ఉందా అని ప్రశ్నించారు. రాజకీయ లబ్దికోసమో, లేక జనసేన మెప్పు కోసమో మా ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదన్నారు. జనసేన నాయకులు విమర్శలు చేస్తే స్వీకరించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని, అట్లు కాక రాజకీయ లబ్దికి విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా ఆ జనసేన నాయకులు తీరు మార్చుకోకపోతే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధికార ప్రతినిధి మధుసూ దన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కె. మల్లికార్జున, పార్టీ సీనియర్ నాయకులు ఆదిరెడి , సురేంద్ర, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శివయ్య, ఉమామహేశ్వరిలు ఉన్నారు.

## 41 రోజుల పాటు అయ్యప్పకు ఉచిత అన్నదానం



**కోవూరు, నవంబరు5 ప్రభాతవార్త :** కోవూరు గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో అయ్యప్ప దీక్ష ధరించిన స్వాములకు డిసెంబర్ నెల 16వ తేది వరకు 41 రోజుల పాటు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ప్రాంగణంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహక కమిటీ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం దేవస్థానంలో ప్రత్యేక పూజల కార్యక్రమం చేపట్టి అనంతరం అయ్యప్పలకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార క్రమంలో రుత్వికులు శేఖర్‌స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య తదితరులు ఉన్నారు.

## వైభవంగా ప్రత్యేక పూజలు



**కోవూరు, నవంబరు5 ప్రభాతవార్త :** కోవూరులోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కైకేయి ద్వాదశి పర్వదినం సందర్భంగా ఉసిరి చెట్టు కింద కొలువై ఉన్న గోపాలకృష్ణుడికి హరేరామ భక్త బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 108 సార్లు విష్ణుసహస్ర నామ పారాయణాన్ని చేపట్టి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవో నెంబరు 52ను ప్రభుత్వం రద్దు చేయాలి



**నెల్లూరు టౌన్, నవంబరు 5, ప్రభాతవార్త:** యానాది గిరిజనుల జీవన ప్రమాణాన్ని దెబ్బ తీసే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబరు 52ను వెంటనే రద్దు చేయాలని యానాది మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి శ్రీను పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు జీవితాన్ని అనుభవిస్తున్న యానాది గిరిజనులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం జీవో నెంబరు 52తో యానాది గిరిజనుల భవితవ్యాన్ని తారుమారు చేసిందని ఆరోపించారు. ఇది ఇలా ఉండగా విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్యామ్యూల్ ఆనంద్ ఏకసభ్య కమిషన్ తీసుకురావడం విరుద్ధంగా ఉందన్నారు. ఈ నెల 7న స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యానాది మహానాడు జిల్లా అధ్యక్షులుగా ఇండ్ల రవి ఎంపిక చేయబడినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యానాది మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి శ్రీను, రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల చినబ్రహ్మయ్య, బాపట్ల జిల్లా అధ్యక్షులు కొమరగిరి నాగేశ్వరరావు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఇండ్ల రవి, కోవూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తిరువీధి కోటేశ్వరి, గిరిజన ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు దాసరి పోలయ్య, చౌటూరు శ్రీనివాసులు, చౌటూరు మురళి, కొమరగిరి దయాకర్, బాపట్ల సత్యవతమ్మ, ఏకుల శిరీష తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా శంకరయ్య నేడు ప్రమాణ స్వీకారం

**నెల్లూరు టౌన్, నవంబరు 5, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా పొదలకూరుకు చెందిన పముజుల శంకరయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఉదయం 10 గంటలకు నగరంలోని మినీ బైపాస్ రోడ్డులోని శ్రీ పద్మావతి మినీ ఫంక్షన్ హాలులో దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే ఆయన ఎన్నికను జిల్లా అధ్యక్షులు మన్నెం సతీష్‌కుమార్ కూడా ప్రకటించి ఉన్నారు. శనివారం సంఘ కార్యాలయంలో శంకరయ్య మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ దేవాంగ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. దేవాంగ సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తానన్నారు.

## సచివాలయం తనిఖీ చేసిన ఎంపిడిఒ



**ఉదయగిరి నవంబర్ 5 ప్రభా తవార్త** మండలంలోని కృష్ణంపల్లి సచివాలయాలను శనివారం ఉద యగిరి ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ త నీకి చేశారు. సచివాలయం పరిధిలో జరిగే పనులపై వివరాలు అడిగి తెలుసుకొని సిబ్బందికి తగు సూచ నలు ఇచ్చారు. జెఎస్ఎస్ పనులు ప్రతి రోజు జరగాలని జగనన్న స్వ చ్ఛ సంకల్పంలో భాగంగా ప్రతి రో జు షెడ్డు పరిశీలన చేయాలని సూ చించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజర్ వందశాతం ఉండాలని అ న్నారు. సచివాలయంలో జరిగే మీసేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఆసేవలనునూరుశాతం పెంచాలని అన్నారు.గ్రామాలలో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి తెలిపారు.వీరితోపాటు ఇఒపిఆర్‌డి మల్లికార్జున,పంచాయితీ కార్యదర్శి అమర్‌నాద్‌రెడ్డి,మండల కో ఆర్డినేటర్ గాజుల ఇమ్రాన్,సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## నేడు గడపగడప కార్యక్రమానికి కాకాణి రాక

**మనుబోలు, నవంబరు 5 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయ,ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం మనుబోలుకు వస్తున్నారు.మధ్యాహ్నం నుండి గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాలరెడ్డి తెలిపారు. శనివారం విలేకర్ల సమావేశంలో మంత్రి గడపగడప కార్యక్రమాన్ని గురించి వివరించారు.కోదండరామపురంలో కొత్తగా సొసైటీ భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని చెప్పారు. సీనియర్ నాయకులు సిహెచ్. అజయ్‌కుమార్‌రెడ్డి,ఉపసర్పంచ్ కె.చంద్రశేఖర్‌రెడ్డి, యం.సాయిమోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## డా॥ రామస్వామిని సత్కరించిన గ్రామీణ వైద్యులు



**కావలి రూరల్, నవంబరు 5 ప్రభాతవార్త** కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మంచికంటి రామస్వామిని కావలి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాలకు శనివారం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నేతలు వెళ్లి డాక్టర్ రామస్వామిన పూలమాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షులు మాచవరం గౌరీశంకర్ మాట్లాడుతూ డాక్టర్ మంచికంటి రామస్వామి కోవిడ్ విపత్కర సమయంలో అందించిన సేవలకు గాను రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకోవడం అభినందనీయమన్నారు. ఆయన రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషంగా వుందన్నరు. ఆయన రోజులలో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి మరెన్నో ఉన్నత పురస్కారాలు అందుకొనికావలి,పరిసర ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండిపోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కావలిలోని గ్రామీణ వైద్యులు గువ్వాడి మాధవ్, షేక్ రహీం, గ్రామీణ వైద్యులు పాల్గొని డాక్టర్ రామస్వామిని అభినందించారు.

## ఉదయగిరి డిడిఒగా డాక్టర్ మురళీకృష్ణా



**ఉదయగిరి నవంబర్ 5 ప్రభాతవార్త** ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల ఇన్‌చార్జి డిడిఒగా డాక్టర్ మురళీకృష్ణా శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల డీడిఒగా ఈయన ఉదయగిరికి ఇంచార్జి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని మర్యాదపూరకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మెట్టప్రాంతమైన ఉదయగిరిలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను తన శాయశక్తులా కృషి చేసి పేదలకు సరైన వైద్యాన్ని అందుబాటులో తీసుకొని వస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది,ఉదయగి ఉపసర్పంచ్ ముత్తుజా,తదతరులు పాల్గోన్నారు.

## చైర్‌పర్సన్‌ని కలిసిన కమ్యూనిటి ఆర్గనైజర్



**బుచ్చి నవంబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాను మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్ ఎస్. కామాక్షయ్య కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో గ్రామీణ ప్రాంతాలలో సంఘాలగా ఉన్న మోపా మను నగరపాలకపంచాయితీలో వీలినం చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు.తద్వారా మున్సిపాల్టీ పరిధిలోకి పొదుపు సంఘాలు ఉంటాయని వాటిని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.చైర్‌పర్సన్ సహకారంతో ముందుకు వెళతానని తెలిపారు.ఈకార్యక్రమంలో వైసిపి యువత అద్యక్షులు చిరమన సురేష్ ఉన్నారు.

## వైద్యశాల రహదారికి శంఖుస్థాపన 8న



**వింజమూరు, నవంబర్5,ప్రభాతవార్త:** వింజమూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కువెళ్ళే రహదారికి ఈనెల 8న శంఖుస్థాపన కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు చేయనున్నారని మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి , పిఎసిఎస్ చైర్మెన్ జూపల్లి రాజారావ్‌లుతెలిపారు. శనివారం రహదారి శంఖుస్థాపన కార్యక్ర మంలో భాగంగా ఆప్రాంతంలో ఏపుగా పెరిగిన చెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కమ్యు నిటీ హెల్త్ సెంటర్‌కు సరైన రహదారి లేకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈకష్టాలను గుర్తించి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి జిల్లా పాలనాధికారులతో మాట్లాడి సిసిరోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించారన్నారు. ఈరహదారిపూర్తయితే రోగులకు , వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఊటుకూరు మాజీఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, బయపురెడ్డి విజయ్‌కృష్ణారెడ్డి, పల్లా మధు, పి.శివారెడ్డి, బోసు మహేష్‌తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు చర్యలు



**వింజమూరు,నవంబర్5,ప్రభాతవార్త:** వింజమూరు మేజర్ పంచాయతీ పరిధిలో దోమల నియంత్రణకు ఏర్పాటు చేసిన ఫాగింగ్ యంత్రాన్ని శనివారం సర్పంచ్ నల్లగొండ్ల సృజన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు అధికంగా వచ్చాయని అనేకమంది అనారోగ్యం బారినపడుతుండడంతో దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టామన్నారు. పంచాయతీ పరిధిలోని ప్రతి హ్యాబిటేషన్‌లో పూర్తిస్థాయిలో ఫాగింగ్ చేస్తామన్నారు. పారిశుధ్యం మెరుకు అన్ని రకాల చర్యలను చేపడుతున్నా మన్నారు .ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శీనయ్య ,సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి , నీలం సంజీవ్‌రెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, మిడదాల రాజారారెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులు పరిశీలన



**వింజమూరు,నవంబర్5,ప్రభాతవార్త:** వింజమూరు మండలం చాకలికొండ ఆర్‌కె ఉన్నత పాంశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఎంపిడిఒ స్వరూపరాణి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నాడునేడు పథకంలో భాగంగా పాఠశాలకు నాలుగు అదనపు గదుల నిర్మాణాలకు 32లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. ఈనిధులతో చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణంలో ఎలాంటి లోపాలు జరగకుండా నాణ్యతాప్రమాణాలు పాటించాలన్నారు. ఈగదుల నిర్మాణంపూర్తయితే విద్యార్థులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు .ఈకార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమేష్, స్థానిక వైసిపి నాయకులు పోలుబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## కావలి రోడ్లు నరకానికి దారులుగా తలపిస్తున్నాయి



**కావలి, నవంబరు 5 ప్రభాతవార్త** కావలి ప్రాంత రోడ్లను పరిశీలిస్తే నరకానికి దారులుగా తలపిస్తున్నాయని జగన్ ప్రభుత్వ పాలనకు నిదర్శనాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్‌లు తెలిపారు. కావలి పట్టణ 16వ వార్డు బాలకృష్ణారెడ్డినగర్ రోడ్లలో శనివారం ఈ నేతలు టిడిపి నాయకులతో పర్యటించారు. బాలకృష్ణారెడ్డినగర్‌లోని ప్రజలతో ముచ్చటించారు. వారు పడుతున్న అవస్థలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జగన్ ప్రభుత్వానికి పరాకాష్టగా ఈ రోడ్లు వున్నాయన్నారు. జగన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి గాలికొదిలేశారన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతోందని ప్రజలకు మంచి రోజులు వస్తాయని వారు తెలిపారు. జగన్‌రెడ్డిని ఇంటికి పంపిస్తే తప్ప ఈ రాష్ట్రం బాగుపడదని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తిరిగి ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కుతారని ప్రజలెవరు భయపడవద్దని తెలిపారు. వారి వెంట టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు,టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. బాలకృష్ణారెడ్డినగర్‌లో టిడిపి నేతలతో బీద రవిచంద్ర, అబ్దుల్ అజీజ్‌లు సుడిగాలి పర్యటనలు చేసి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించారు.

## చంద్రబాబునాయుడు పెద్ద డ్రామా ఆర్టిస్టు



**బుచ్చి నవంబర్ 5 ప్రభాతవార్త** చంద్రబాబునాయుడు అవసరానికి అణుగుణంగా వ్యవహారించే పెద్ద డ్రామా అరిస్టు అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించారు.మినగల్లు గ్రామంలో జరిగిన గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డిని నాటకాల రాయుడు అని విమర్శించిన చంద్రబాబునాయుడు పెద్ద డ్రామా ఆర్టిస్టు అని ఎద్దేవ చేశారు.దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు బిడ్డనిస్తే నువ్వు ఆయనకు వెన్నుపోటు పొడిచావని విమర్శించారు.జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు చంద్రబాబుకు లేదని అన్నారు.9 సంవత్సరాలు చంద్రబాబునాయుడుతో ఎమ్మెల్యేగా పనిచేసిన నాకు తెలుసు ఆయన డ్రామాలని స్పష్టం చేశారు.పరిటాల రవి చనిపోయినప్పుడు దుకాణాలు,బస్సులు తగలబెట్టమని చంద్రబాబునాయుడు తమకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఇటువంటి డ్రామాల రాయుడుపై రాళ్ళు వేయాల్సిన అవసరం వైసిపి నాయకులకు ,కార్యకర్తలకు లేదని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు అమలు చేస్తున్న ఏకైక ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. రానున్న రోజులలో చంద్రబాబునాయుడ్ని ప్రజలు మరోసారి రాళ్ళతో తరిమికొట్టనున్నారని చెప్పారు.శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు దీవించనున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన నూతన హెల్త్‌సెంటర్ భవనాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి,జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు,పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ య ర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,తహసిల్దారు ప్రమీలా,ఎంపిడిఓ నరసింహారావు, మండల కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి గ్రామ సర్పంచ్ బొర్రు పూజిత,ఎంపిటిసి సభ్యురాలు నాగిరెడ్డి కీర్తనరెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలా బేగం,కంఠా అనంతమ్మ, బెల్లం మల్లారెడ్డి, చీర్ల ప్రసాద్‌యాదవ్,మోర్ల మురళీ,నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి,పిడుగు మధు,బొ ర్రురా ము,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి,మల్లికార్జునరావు,చల్లాయపాలెం పెంచలయ్య, సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.

## తూనికలు-కొలతల అధికారుల ఆకస్మిక తనిఖీలు



**వింజమూరు,నవంబర్5,ప్రభాతవార్త:** వింజమూరులోని పలు పచారీదుకాణాలను తూనికలు- కొలతలు అధి కారులు ఆకస్మికంగా తనఖీలు చేపట్టారు. ఈసందర్భంగా తూనికల అధికారి కరిముల్లా మాట్లాడుతూ పలు ఫిర్యాదుల నేపథ్యంలో దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. బియ్యం 25కిలోలకు బదులు 23కిలోల బస్తాను విక్రయిస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారని ఫిర్యాదులు అందడంతో తనిఖీలు నిర్వ హించా మన్నారు. కానీ తనిఖీల్లో 25కిలోల బస్తాను మాత్రమే విక్రయిస్తున్నారని , దుకాణాల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదన్నారు. ఎవరైనా దుకాణా దారులు వినియోగదారులను మోసగిస్తే శాఖపరమైన తనిఖీలు నిర్వహించి చర్యలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ రామస్వామిని సత్కరించిన టిడిపి నేతలు బీద, అజీజ్



**కావలి, నవంబరు 5 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ రామస్వామిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులు ఘనంగా సత్కరించి అభినందించారు.శనివారం టిడిపి నేతలతో డాక్టర్ రామస్వామి వైద్యశాలకు తరలివెళ్లారు. డాక్టర్ రామస్వామిని దుశ్శాలువలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడారు. కొవిడ్-19 విపత్కర పరిస్థితులలో డాక్టర్ రామస్వామి తన వైద్యశాలలో కరోనా బాధితులకు సేవలందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఆయన ఎన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని కోరారు. వారి వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, అన్నపూర్ణ శ్రీను, పోతుగంటి శ్రీకాంత్, షేక్ మస్తాన్, ఏగూరి చంద్రశేఖర్, గొట్టిపాటి రాము, తదితరులు పాల్గొన్నారు. టిడిపి నేతలు, కార్యకర్తలతో రామస్వామి వైద్యశాల కిక్కిరిసిపోయింది.

## పాస్టర్ల వేతనాలకు ఈ నెల 10లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**నెల్లూరు టౌన్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి పాస్టర్‌లకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి నెల రూ.5వేలు గౌరవ వేతనం పొందేందుకు ఇబిసి నేస్తం పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని మైనారిటీస్ సంక్షేమ అధికారి ఎస్.కనకదుర్గ తెలిపారు. రెండో విడతలో భాగంగా ఈ నెల 10 వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు చర్చికి పొషెసన్ సర్టిఫికేట్, చర్చి స్థలము దానపత్రము రిజిస్ట్రేషన్, చర్చి పేరుపై బ్యాంకు అకౌంట్, చర్చి అద్దె భవనంలో రిజిస్ట్రేషన్ అయి ఉండాలని లేదా లాయర్ నోటంరీ కలిగి ఉండాలన్నారు. సంబంధిత పాస్టర్లు ఈ నెల 10 లోగా గ్రామ వలంటీర్ల ద్వారా సంబంధిత సచివాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

## స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండండి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న కార్యదర్శులు స్థానిక ప్రజలకు అనుదినం అందుబాటులో ఉండాలని, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్ర స్థాయి వరకు ప్రజలకు సంక్షేమం అందేలా బాధ్యత వహించాలని కమిషనర్ డి.హరిత ఆదేశించారు. స్థానిక 39/2 మూలాపేట, ఈఎస్ఆర్ఎం పాఠశాల, కొండ దిబ్బ సమీపంలోని సచివాలయాన్ని కమిషనర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి సచివాలయం పరిదధిలోని గృహాలు, కమర్షి యల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేశారా అని విచారించారు. కమర్షియల్ ఆస్తి పన్నులతో పాటు ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచి వాలయం కార్యదర్శులకు సూచించారు. మంచినీటి కొళాయిల నూతన కనెక్షన్ల మంజూరుకు ప్రజల్లో అవగాహన పెంచాలని, అనుమతులు లేని కనెక్షన్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ తప్పనిసరిగా ప్రతి రోజూ ధరించాలని కమిషనర్ సూచించారు.

## 69 తీర్మానాలకు ఆమోదం తెలిపిన కౌన్సిల్



**బుచ్చి నవంబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ కార్యాలయంలో నగర్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అద్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో 70 తీర్మానాలు పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు జరిగిన కౌన్సిల్ సమావేశంలో 70 తీర్మానాలు కౌన్సిల్‌కి తెలియజేయగా ఇందులో 69 తీర్మానాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందని చెప్పారు. కమీషనర్ చంద్రశేకర్‌రెడ్డి మాట్లాడుతు కౌన్సిల్ సమావేశంలో 69 తీర్మానాలకు ఏకాభిప్రాయంగా ఆమోదం తెలపడం జరిగిందని అన్నారు.రామచంద్రాపురం గ్రామంలో ప్రవేటు ఏజన్సీ ఫుట్ ఐటమ్ స్‌కు లీస్‌కి అడిగగా ఈ తీర్మానాన్ని ప్రస్తుతం వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో కౌన్సిల్ పుట్టా శివకుమార్‌రెడ్డి మాట్లాడుతు కౌన్సిల్ అందరికి సమానంగా చూడాలని ఆయనకోరారు.ఈకార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గోన్నారు.

## నారాయణలో మంగళవారం అలర్జీ వైద్య శిబిరం



**నెల్లూరురూరల్, నవంబరు 5, ప్రభాతవార్త:** నారాయణ వైద్య కళాశాల ఈఎన్‌టి విభాగం ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం అలర్జీ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో ఉచిత సంప్రదింపులు నిర్వహిస్తామన్నారు. రూ.2వేల విలువైన ప్రాథమిక పరీక్షలు కేవలం 900 రూపాయలకే నిర్వహిస్తారన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి వైద్యులు సూచించిన రూ.1500 విలువైన అలర్జీ పరీక్షలను రూ.750లకే వైద్య శిబిరంలో చేస్తారన్నారు. అంతేకాకుండా అలర్జీ నివారణ ఇంజక్షన్ ఒకరోజు హాస్పిటల్ చార్జీలతో కలిపి 600 రూపాయలకే ముక్కు ద్వారా అందిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. సంబంధిత విభాగాధిపతి డాక్టర్ ఎన్.జనార్ధన్, ప్రొఫెసర్ డాక్టర్ వి.కృష్ణచైతన్య, ఏజిఎం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేత చక్కా మృతి పార్టీకి తీరని లోటు



**కావలి,నవంబరు 5 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కావలి పట్టణ మాజీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చక్కా నరసింహం మరణం టిడిపి పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. కావలి పట్టణంలోని చక్కా నివాసంలో శనివారం జరిగిన ఉత్తరక్రియల కార్యక్రమంలో బీద రవిచంద్ర, షేక్ అబ్దుల్ అజీజ్, మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు పాల్గొన్నారు. చక్కా నరసింహం చిత్రపటానికి బీద పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఆయన ఎంతగానో పాటుపడ్డారన్నారు. ఆయన తుదిశ్వాస వరకు టిడిపి పార్టీలోనే కొనసాగి ప్రత్యేకతను చాటిచెప్పారన్నారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఓదార్చారు. అండగా వుంటామని హామీ ఇచ్చారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, ఆవుల రామకృష్ణ, ఉప్పాల వెంకట్రావు, తటవర్తి వాసు, కోట రమేష్, పోతుగంటి శ్రీకాంత్, చక్కా కేశవ, చక్కా సూరి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తలు సేవాకార్యక్రమాలలో పాల్గొనాలి




**బిట్రగుంట,నవంబర్5,ప్రభాతవార్త:** జనసేన పార్టీ కార్యకర్తలు అన్నదానం,సేవాకార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని ఆపార్టీనేత ఎం.డి అజమ్ విజ్ఞప్తిచేశారు.బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణకేంద్రంలో శనివారం ఎం.డి అజమ్‌కుమారుడు ఎం.డి అశ్వాక్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ జన్మదినాలు,పర్వదినాలు పురష్కరించుకొని నిరుపేదలకు సేవచేయడమే లక్ష్యంగా వుంచుకోవాలని,వారికేసమస్య వచ్చినా అండగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో జనసేనపార్టీ కావలిపట్టన అధ్యక్షుడు పి.సాయి విటల్,కార్యదర్శి ప్రవీణ్,కాలేష,ఆదరణకేంద్రం డైరెక్టర్ కె.సింహాద్రిరావు,జనసైనికులుపాల్గొన్నారు.చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రోడ్‌కు ఇరువైపులా కంపచెట్లు తొలగింపు



**కొండాపురం,నవంబర్5,ప్రభాతవార్త:** కొండాపురం నుంచి మర్రిగుంటకు వెళ్ళే రోడ్‌లో ఇరువైపులా కంపచెట్లు మలిచి రోడ్ కుచించిపోయింది వాహనచోదకులు నానాఇబ్బందులు పడుతూ పోతున్నారు.ఇదిగమనించిన స్తానిక సర్పంచ్ దార్లగోపి రోడ్‌కు ఇరువైపుల వున్న చెట్లను తొలిగించేందుకు శనివారం శ్రీకారం చుట్టారు.రోడ్‌కు ఇరువైపుల వున్న చెట్లను తొలగించడంవల్ల వాహనచోదకులు ఊపిరిపీల్చుకున్నారు.

## మున్సిపల్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ యధావిధిగా కొనసాగించాలని ధర్నా



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:** మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పోరాడి సాధించుకున్న ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ జనవరి నుంచి నేటి వరకు కార్మికులకు చెల్లించిన వాటిని తిరిగి రికవరీ చేయాలని అధికారులు కమిషనర్‌లకు నోటీసులు జారీ చేయడం దుర్మార్గమని, వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ డి.హరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య, రూరల్ గౌరవాధ్యక్షులు కిన్నెర కుమార్ మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ కింద రూ.6 వేలు ఇచ్చారన్నారు. ఆ హెల్త్ అలవెన్స్‌లను జనవరి నెల నుంచి ఆపివేయగా మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేసి తిరిగి సాధించుకున్నారని తెలిపారు. ప్రస్తుతం 22.10.2022 న విజయవాడ సిఎఫ్ఎంఎస్ అధికారుల ట్రెజరీ అధికారులకు మున్సిపల్ కార్మికులకు జనవరి నుంచి ఇచ్చిన హెల్త్ అలవెన్స్‌ను వారి జీతాల నుంచి రికవరీ చేయాలని నోటీసులు పంపించడం దుర్మార్గమన్నారు. కొన్ని చోట్ల హెల్త్ అవెన్స్‌ను వెంటనే తిరిగి జమ చేయాలని చెబుతున్నారని, కార్మికుల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో ఏ ఒక్క సమస్య పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వమే సమస్యలను సృష్టించి తిరిగి మరలా వాటిని పరిష్కారం చేస్తున్నట్లుగా నటిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా సరే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ పారిశుధ్య కార్మికుల జీతాల నుంచి ఆరు నెలల హెల్త్ అలవెన్స్ రికవరీ చేస్తామని చెప్పే జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బత్తల కిష్టయ్య, కొండా ప్రసాద్, సంపత్, రంగయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దేశమూర్తి సుజాతమ్మ, అశోక్, లోకేష్, వజ్రమ్మ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి



**నెల్లూరు టౌన్, నవంబరు 5, ప్రభాతవార్త:** బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ నవంబరు 7వ తేదీన నెల్లూరులోని కలెక్టరేట్ ఎదుట జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని గిరిజన ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె.సి.పెంచలయ్య కోరారు. నెల్లూరులోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో గిరిజన ఐక్య కార్యచరణ కమిటటీ నాయకులు మహా ధర్నా కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మీడియాతో మాట్లాడుతూ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే విషయమై ఏర్పాటు చేసిన శ్యామ్యూల్ ఆనంద్‌కుమార్ ఏకసభ్య కమిషన్‌ను, దీనిపై విడుదల చేసిన జీవో నెంబరు 52ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నవంబరు 7వ తేది నెల్లూరులోని కలెక్టరేట్ వద్ద జరిగే మహా ధర్నాలో గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ కె.సి.పెంచలయ్య, జిల్లా నాయకులు బి.ఎల్.శేఖర్, రాపూరు కృష్ణయ్య, దాసరి పోలయ్య, చౌటూరు శ్రీనయ్య, ఇండ్ల రవి, కొమరగిరి దయాకర్, కత్తి రామచంద్రయ్య, మహిళా కమిటీ సభ్యులు చెంబేటి ఉష, బాపట్ల సత్యవతి, చెంబేటి సుమతి, ఏకొల్లు లక్ష్మి తదితరులు పాల్గొనాలన్నారు.

## టి.డి.పి యూత్ ఉపాధ్యక్షుడుగా రాగాల శివకృష్ణ



**ముత్తుకూరు,నవంబర్5,ప్రభాతవార్త:** మండలంలోని కృష్ణపట్నం గ్రామానికి చెందిన రాగాల.శివకృష్ణను టి.డి.పి ముత్తుకూరు మండల ఉపాధ్యక్షుడుగా ఆపార్టీ అదిష్టానం ఖరారు చేయడం జరిగిందని మండల టి.డి.పి అధ్యక్షుడు పల్లంరెడ్డి.రామమోహన్‌రెడ్డి తెలిపారు.ఆయన శనివారం విలేఖర్లతో మాట్లాడుతూ పార్టీ అధికారంలో వున్నపుడు,ప్రతిపక్షంలో వున్నపుడు పార్టీకి శివకృష్ణ ఎనలేనిసేవ చేశాడని దానికి గుర్తింపుగా మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆశీస్సులతో పదవి రావడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో టి.డి.పికి యువత ప్రధాన ఆయుదమని ఆయన తెలిపారు.అనంతరం రాగాల.శివకృష్ణ మాట్లాడుతూ 2024లోజరిగే ఎన్నికల్లో టి.డి.పి విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు.యువత టి.డి.పి వైపు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు.పార్టీకి నేను చేసిన సేవలను గుర్తించి పదవికేటాయించడం అభినందనీయమని అందరిని కలుపుకొనిపోయి పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు.స్తానిక నాయకుడు వేకుల కోదండరామయ్యఆశీస్సులు ఎక్కువగా వున్నాయని అన్నారు.అనంతరం కృష్ణపట్నంలో రాగాల.జనార్ధన,శ్రీకాంత్ ఆద్వర్యంలో కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.

## ఓటు నమోదుపై ప్రచారం



**జలదంకి,నవంబర్5,ప్రభాతవార్త:** జలదంకి పంచాయతీలోని పట్టభద్రులందరూ తమ ఓట్లను నమోదుచేయించు కోవాలని మాజీ సర్పంచ్ తిప్పారెడ్డి ఇందిరమ్మ కోరారు.శనివారం ఆమె గ్రామంలోని పలువురు పట్టభద్రులను కలశారు.త్వరలో జరగబోయే ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ అందరూ తప్పక తమ ఓటుహక్కును వినియో గించుకోవలసిన అవసరం వుందని వివరించారు.ఓటు అనే ఆయుధాన్ని తప్పక వినియోగించుకోవాలని కావున అందరు త్వరగా ధరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఆమెవెంట సర్పంచ్ చలంచర్ల అనూరాధ తదితరులు వున్నారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో.. అర్బన్, సంతపేట, దర్గామిట్ట, బారకాసు, సీతారామపురం, కొండాపురం మండలాలకు విలేకరులు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031